epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 01 | సంచిక : 127 | మంగళవారం | 08.10.2024





## నకిలీలపై నజర్..!

### డీఎస్సీ 2024 అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి

- 517 మంది అభ్యర్థుల పరిశీలన
- 16 మంది గైర్హాజరు

**మన చౌరస్తా, జనగామ ప్రతినిధి :**

జనగామ జిల్లాలో డీఎస్సీ 2024 నియామక అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను విద్యాశాఖ అధికారులు పూర్తి చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్టన్ పాఠశాలలో ఈనెల 3, 4 , 5వ తేదీల్లో నిర్వహించిన సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించారు. జిల్లాలో మొత్తం 221 పోస్టులు ఉండగా 1 : 3 నిష్పత్తిలో భాగంగా 533 మంది అభ్యర్థులు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరు కావాల్సి ఉండగా 517 మంది హాజరయ్యారు. 16 మంది గైర్హాజరయ్యారు.

**ఇతర జిల్లాల్లో నకిలీల్ల బెడద..**

డీఎస్సీ 2024 నియామక ప్రక్రియలో ఇతర జిల్లాలో పలువురు అభ్యర్థులు స్థానికత (లోకల్) విషయంలో నకిలీ సమర్పించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఆయా జిల్లాల్లో అభ్యర్థులు విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం . దీంతో ప్రభుత్వం ఈనెల 9న నిర్వహించాల్సిన నియామక ప్రక్రియ కొంత ఆలస్యంగా అయ్యే అవకాశాలు కనిపిస్తున్నట్టు తెలుస్తోంది. ఒకసారి నియామక ప్రక్రియ జరిగి నియమక పత్రాలు అందించే కన్నా మరోసారి క్రాస్ చెక్ చేయించి ప్రక్రియను పూర్తి చేస్తే బాగుంటుందని పలువురు అభ్యర్థులు అభిప్రాయపడుతున్నారు . ఇదిలాఉండగా అభ్యర్థుల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు విద్యాశాఖ అధికారులు నకిలీలపై నజర్ వేసినట్టు సమాచారం.

**అడ్డదారిలో సర్టిఫికెట్లు..**

టీచర్ పోస్టును ఎలాగైనా చేజిక్కించుకోవడానికి కొన్ని జిల్లాల్లో అభ్యర్థులు నకిలీ స్థానికతతో సర్టిఫికెట్లు తెస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయి. ఒక్కో పోస్టుకు ముగ్గురు చొప్పున రాష్ట్ర అధికారులు మెరిట్ లిస్ట్‌ను జిల్లాలకు పంపగా అందులో ఎవరి లోపాలు ఏమిటని అభ్యర్థులు పరస్పరం కూపీ లాగుతున్నారు. నిబంధనల ప్రకారం ఒకటి నుంచి ఏడో తరగతి వరకు అభ్యర్థి నాలుగేళ్లు ఎక్కడ చదివితే అక్కడే స్థానికతగా పరిగణిస్తారు. గతంలో నాలుగు నుంచి పదో తరగతి వరకు నాలుగేళ్లు పరిగణనలోకి తీసుకొనేవాళ్లు. కానీ ఇప్పుడు ఒకటి నుంచి ఏడో తరగతి నిబంధన ఉండడంతో ఏదో ఒక స్కూల్ నుంచి అభ్యర్థులు ధ్రువీకరణ తెస్తున్నారు. దీన్ని పరిశీలించేందుకు విద్యాశాఖ వద్ద సరైన రికార్డులు కూడా ఉండడం లేదు. కరోనా అనంతరం చాలా వరకు ప్రైవేటు ప్రాథమిక స్కూళ్లు మూతపడడం వల్ల వాటిల్లో చదివిన విద్యార్థుల రికార్డులు ప్రభుత్వం వద్ద పక్కాగా లేవు. దీన్ని అవకాశంగా తీసుకున్న అభ్యర్థులు నకిలీ సర్టిఫికెట్లు తెస్తున్నారని అధికారులకు అందుతున్న ఫిర్యాదులు అందుతున్నాయి. మరోవైపు ఆర్థికంగా వెనుకబడిన వర్గాల కోటాలోనూ నకిలీ సర్టిఫికెట్లు వస్తున్నాయనే ఫిర్యాదులు వస్తున్నాయి. సాధారణంగా ఇవి అధికారికంగా వచ్చే ధ్రువపత్రాలు కావడంతో పెద్దగా ఇబ్బంది ఉండదని అధికారులు భావించగా చాలా చోట్ల అనర్హులు ఈ పత్రాలు తీసుకురావడం గందరగోళానికి దారితీస్తోంది.



**పక్కాగా వెరిఫికేషన్**

"సర్టిఫికెట్ వెరిఫికేషన్ విషయంలో జనగామ జిల్లాలో అయితే తమకు ఎలాంటి ఫిర్యాదులు అందలేదు. వేరే జిల్లాల విషయం మాకు తెలియదు. జిల్లాలో మాత్రం వెరిఫికేషన్ ప్రక్రియ పకడ్బందీగా కొనసాగుతోంది. అభ్యర్థల సర్టిఫికెట్లు నకిలీవని తేలితే భవిష్యత్తులోనై చర్యలు తప్పవు.

- కె.రాము, డీఈవో

**శాంతి భద్రతల పరిరక్షణ కోసమే కార్డెన్ సెర్చ్ : ఏసీపీ** 2



**అధికారులు నిబద్ధతతో పనిచేయాలి** 3

- జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా



**పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి** 2

- ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి



**హైడ్రాను అన్ని ప్రాంతాలకు విస్తరించాలి** 2

- మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి